# ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం

శుక్రవారం,మార్చి,13,2026 | పేజీలు : 8


## చిలుకూరు పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అగ్ని ప్రమాదాల నివారణ ప్రదర్శన అవగాహన సదస్సు...

మార్చి 12:( ప్రజా దర్బార్) గురువారం పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ చిలుకూరు పాఠశాల యందు వంటగ్యాస్ లీకేజీ పేలుడు వీటి పైన ఫైర్ స్టేషన్ సిబ్బంది అవగాహన కల్పించారు విద్యార్థులలో అవగాహన కల్పించి పలు ప్రశ్నల ద్వారా విషయాన్ని రాబట్టారు ప్రదర్శన ప్రదర్శన ద్వారా అగ్ని ప్రమాదాల నుంచి వంట గ్యాస్ లీకేజీ ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవా లో భవనాలపై నుంచి కిందికి మనుషుల్ని  ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారావు అదే విధంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డాక్టర్ బాబు లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్ నాగయ్య ఎఫ్ ఎఫ్ టి ప్రవీణ్ ఫైర్ ఫైటర్స్ డి. ప్రకాష్ , బి. వీరబాబు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'..

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి12: జిల్లాలో "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ గార్డెన్ లో ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సర్పంచ్లు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ఆదిలాబాదు, బోథ్ ఎమ్మెల్యేలు పాయల శంకర్, అనిల్ జాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు. ముందుగా జిల్లాలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్యారోగ్య శాఖ, వ్యవసాయ శాఖ (రైతు భరోసా, రుణమాఫీ), విద్యాశాఖ (అమ్మ ఆదర్శ పాఠశాల), ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ద్వారా చేపడుతున్న కార్యకలాపాలు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమం, అటవీ శాఖ ద్వారా పర్యావరణ పరిరక్షణపై సంబంధిత, ఇతర శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.  ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. జిల్లాలో "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని, ఈ ప్రత్యేక కార్యక్రమం మార్చి 6న ప్రారంభమై జూన్ 12 వరకు కొనసాగుతుందని అన్నారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, గ్రామ, వార్డు స్థాయిలో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, వార్డుల్లో వార్డు సభలు నిర్వహించి, అభివృద్ధి పనులపై సమీక్ష జరపాలని ఆదేశించారు. ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు పరిశుభ్రతలో భాగంగా గ్రామా ల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య పనులు, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్.  ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్. మే 4 నుండి 9 వరకు రైతు సంక్షేమంలో భాగంగా వ్యవ సాయం, రెవెన్యూ, నీటి పారుదల శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి, పిల్లల రక్షణ 'డ్రగ్స్ కు నో' ప్రచారం, విద్య, యువత–క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటివి అమలు చేయడం జరుగుతుందని వివరించారు. కొత్తగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లకు ఇది మొదటి శిక్షణ అని, సర్పంచులు, కౌన్సిలర్లు సమన్వయంతో పని చేసి జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని




కోరారు. ఆదిలాబాదు శాసన సభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిష్కరించడంలో సర్పంచ్లు, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మనం చేసిన పనుల ఆధారంగానే ప్రజలు భవిష్యత్తులో మనల్ని ఎన్నుకుంటారని తెలిపారు. అనంతరం రైతులకు ఉచితంగా అందించేందుకు 500 రూపాయల విలువగల ఐదు రకాల కూరగాయల విత్తనాల కిట్ ను కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, డిఆర్డీఓ రవీందర్, డిపిఓ రమేష్, అదనపు ఎస్పీలు సురేందర్ రావు, మౌనిక, మున్సిపల్ వైస్ చైర్మన్ రోహి త్, జిల్లా ఉద్యానవన అధికారి నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ రాజు, సర్పంచ్ లు, మున్సిపల్ వార్డుల కౌన్సిలర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం

మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్,మార్చి12(ప్రజా దర్బార్): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమా న్ని విజయవంతం చేయడానికి నూతన మున్సిపల్ చైర్మన్లు, వార్డ్ మెంబర్లు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, డీఆర్వో చంద్రవతి, ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.




## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం

మెట్పల్లి రూరల్ మార్చి 12 (ప్రజా దర్బార్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు గ్రామ సర్పంచ్ పుల్ల సాయి గౌడ్  ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలకు ాూ పాకెట్స్ పంపిణి చేయడం జరిగింది.



# జయ్యారం జడ్పీ స్కూల్లో ఎస్ఎస్సి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 12 :- మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం జయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని 9వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి చదివి పదవతరగతి పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు మంచిపేరు తేవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రామకృష్ణ ప్రసంగిస్తూ కార్పొరేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఆలోచన శక్తి సృజనాత్మక శక్తి అధికంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు కలెక్టర్లుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఉన్నత స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఉపేందర్ మాట్లాడుతూ పరీక్షల్లో అక్షర దోషాలు లేకుండా అందంగా రాయాలని పరీక్షల మెలుకువలను విద్యార్థులకు తెలియజేశారు . ఉపాధ్యాయులు ఉపేందర్ మాట్లాడుతూ లక్ష్యాలు నిర్దేశించుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. తర్వాత అంగరంగ వైభవంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో కోలాహలంగా విద్యార్థిని విద్యార్థులు పాటలు స్టెప్పులతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో. ముఖ్య అతిథి ఎంఇఓ పిఎంశ్రీ జయరం మోడల్ ఆఫీసర్ ఎన్.రవి కుమార్ తేజోనాథ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీ , ఉపాధ్యాయులు రామకృష్ణ , ఉపేందర్, విద్యార్థులు పాల్గొనారు.

# మేడిపల్లి జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు

## - వాలంటీర్లకు సొంత నిధులతో జీతాలు అందజేసిన మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి,మార్చి11 (ప్రజాదర్బార్) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ మేడిపల్లి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్య ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి విద్యార్థులను ఆశీర్వదించి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని నిరంతరం శ్రమిస్తే విజయాన్ని సాధించవచ్చని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. అదేవిధంగా పాఠశాలలో సేవలందిస్తున్న వాలంటీర్ల సేవలను అభినందిస్తూ హరిశంకర్ రెడ్డి తన సొంత నిధులతో నాలుగు నెలల జీతాలను అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఆయన ఈ సహాయాన్ని అందించడంతో వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పదో తరగతి విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు



శంషాబాద్ ఫిబ్రవరి 12 ( ప్రజాదర్బార్): -రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అనుసూచిత జాతుల విభాగం ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ విభాగం కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు నర్కుడా గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి విజయవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాజ్యసభలో తెలంగాణ గళాన్ని బలంగా వినిపిస్తూ రాష్ట్ర సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి ఆయన సేవలు ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ మరోసారి అభినందనలు తెలిపారు.

# చట్ట విరుద్ధంగా ఎల్పిజి గ్యాస్ రేట్లను పెంచిన పెట్రోల్ పుంపు ల పై చర్యలు తీసుకోవాలి - బి ఆర్ టి యు



నాచారం, మార్చి 12(ప్రజాదర్బార్ ) చట్ట విరుద్ధంగా ఎల్పిజీ గ్యాస్ రెట్లను పెంచి ఆటో కార్మికుల పొట్ట కొడుతున్న పెట్రోల్ పంపు ల పై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య డిమాండ్ చేసారు. అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ రేట్లు పెరుగుతున్నాయని ఆయిల్ కంపెనీల అనుమతి లేకుండా బ్లాక్లో అమ్ముతున్న ఎల్పిజి సిఎన్జి బంకులు మీటర్ పై30 నుండి 40 రూపాయలు అదనంగా అమ్ముతున్న పెట్రోల్ పుంపు ల చర్యలు తీసుకోవాలని మారయ్య డిమాండ్ చేసారు. ఎల్పిజీ గ్యాస్ ధరలు పెంచి పెట్రోల్ పుంపు వారు ఇష్టాను సారంగా అమ్ముతుండటంతో ఆటో కార్మికులు లబోదిబో అంటున్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి అక్రమంగా రేట్లు పెంచిన గ్యాస్ ఏజెన్సీ లపై చర్య తీసుకోవాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వేముల మారయ్య రాష్ట్ర అధ్యక్షులు బి ఆర్ టి యు ఆటో యూనియన్ శాతం రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు కాప్రా డివిజన్ అధ్యక్షులు రామాంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పదో తరగతి విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలి :ఏబీవీపీ

జన్నారం, మార్చి 12 (ప్రజాదర్బార్)జన్నారం పరిధిలో పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు భయభ్రాంతులకు గురి కాకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు పందిరి మనీష్ సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలను సాఫీగా పూర్తి చేయాలని, భయం లేకుండా ధైర్యంగా రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలరని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలు ఎంతో ముఖ్యమని, అందువల్ల సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రెసిడెంట్ గుర్రపు రిశ్వంత్తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మూల నక్షత్ర పూజలు-భక్తులతో కిటకిటలాడిన ఆలయం

## --పదవతరగతి విద్యార్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు

జగిత్యాల,మార్చి12,(ప్రజాదర్బార్)జగిత్యాల పట్టణానికి సమీపంలో ని నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ లో కొలువై ఉన్న శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు నిర్వహించారు ఉదయం అమ్మవారి మూల విరాట్ కి పూజలు జరిపి తదుపరి భక్తుల చే సరస్వతి హోమం నిర్వహించారు.అలాగే ఈ నెల 14 వ తేదీన ప్రారంభం అవుతున్న దృష్ట్యా విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి ని దర్శించుకొని హాల్ టికెట్స్ పూజ చేపించుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్నారు ఈ మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమము నిర్వహించారు తదుపరి కోరిన కోరికలు తీర్చుతున్న చదువుల తల్లికి భక్తులు ముడుపులు కట్టుకున్నారు ఈ కార్యక్రమంలో వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ మూల నక్షత్రం సందర్భంగా ఆలయ కమిటీ వారిచే విచ్చేసినటువంటి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలోఆలయ ఫౌండర్ మాజీ ఎమ్మెల్సీ బండారి కమలాకర్ రావు దంపతులు, కార్యదర్శి బండారి వేణుగోపాల్ రావు దంపతులు,ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారావు, గంప రాములు, చకినం ప్రసాద్ ,బోనగిరి సురేష్, ఏలిమిల్ల సత్తయ్య, బాపురెడ్డి ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మి నర్సింహ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# చింతగూడలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్



జన్నారం, మార్చి 12 (ప్రజాదర్బార్)జన్నారం మండలం చింతగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గ్రామపంచాయతీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలన సేవలు సులభంగా అందుతాయని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కళ్లెం రాజన్న, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన గ్యాస్ కష్టాలు.. లబోదిబో మంటున్న వినియోగదారులు

**ఇరాన్ యుద్ధం వేల గ్యాస్ ధరలకు రెక్కలు. అక్కడ యుద్ధం.. ఇక్కడ సంకటం- ఇదే అదునుగా సొమ్ము చేసుకుంటున్న ఏజెన్సీ యజమానులు గ్యాస్ డెలివరీ బాయ్స్- బ్లాక్లో సిలిండర్ ధర 1600 నుంచి 1700 - గ్యాస్ బుకింగ్ అవ్వక వినియోగదారుల ఇక్కట్లు.-చిన్న తరహా వ్యాపారులపై తీవ్ర ప్రభావం-ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ ఫ్రీగా దొరికేటట్లు చూడాలని వినియోగదారుల వేడుకోలు.**



మిర్యాలగూడ మార్చి 12( ప్రజా దర్బార్):- పశ్చిమ ఆసియా లో కొనసాగుతున్న యుద్ధంతో ఎల్పిజి సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇప్పటికే పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలతో సామాన్యులు సతమతమవుతుండగా తాజాగా గ్యాస్ కొరత మరింత వేధిస్తోంది. పట్టణాల్లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రమైంది. హోటల్లు ,రెస్టారెంట్లు, వాహనాదారులకు గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్లు మూతపడే స్థితికి వచ్చాయి. ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడడంతో యజమానులు కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితులలో దృష్ట్యా ఇంధనం మూడు చమురు గ్యాస్ పై తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయాలు చర్చించుకున్న లోపే వంటగ్యాస్కు రెక్కలు వచ్చి వినియోగదారుడికి అందని ద్రాక్షగా తయారైంది. ఇంట్లో ఒకసారిగా గ్యాస్ లు అయిపోతుండడంతో బుకింగ్లు సైతం మొరాయిస్తుండడంతో ప్రజలు గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్యాస్ వినియోగదారులకు ఇంట్లో వంట చేసుకునే మహిళలు గ్యాస్ ప్రభుత్వపరంగా బుకింగ్ కాకపోవడంతో దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా చేసుకున్న గ్యాస్ డెలివరీ చేసే బాయిలు ఒక్క బండపై 1600 రూపాయలు ఛార్జ్ చేస్తున్నట్లు వినికిడి. ఒక్క గ్యాస్ బండ 1600 రూపాయలు అయితే సామాన్యుడు ఎలా బతకాలని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అయితే గ్యాస్ బుకింగ్ చేసుకున్న వారికి 1150 రూపాయలకే గ్యాస్ అందుతుంది. కానీ బుకింగ్లు కాకపోవడంతో మా పరిస్థితి ఏంటి అని వినియోగదారులు లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం గ్యాస్ వినియోగదారుడికి బ్లాక్లో ఒక బండ గ్యాస్ కావాలి అంటే 1600 రూపాయలు అడుగుతున్నారు. బుకింగు చేసుకున్న వారికి 1150 రూపాయలు మాత్రమే. మిగతా 450 రూపాయలు గ్యాస్ ఏజెన్సీ యజమానులకా...లేక గ్యాస్ డెలివరీ చేసే బాయి లకా..అని వినియోగదారులు తీవ్ర చర్చలో మునిగిపోతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో తీవ్రంగా గ్యాస్ కష్టాలు మొదలయ్యాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చిన్న మధ్య తరహా హోటల్స్ నడుపుకునే వ్యాపారస్తుల పరిస్థితి జీవన విధానం ప్రశ్నార్థకంగా మారింది. ఇంత ఇంత రేట్లు పెట్టి గ్యాస్ బండలుకొని వ్యాపారం చేయాలంటే చాలా ఇబ్బందికరమని వ్యాపారస్తులు బోరుమంటున్నారు. ఒక్క బండ సిలిండర్ ధర ఒక్కసారిగా 450 రూపాయలు పెరగడంతో తమ జీవిత గమ్యం ఎటు పోతుందోనని భయాందోళనలకు గురవుతున్నారు.



# పిఏసిఎస్ నందు ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రం ప్రారంభోత్సవం

మేళ్లచెరువు మార్చి 12 ప్రజా దర్బార్ మెళ్లచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు, ప్రధాన మంత్రి జన ఔషది కేంద్రం ప్రారంభించిన ప్రవీణ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రము వద్ద జ్వరము దగ్గు జలుబు షుగరు బిపి థైరాయిడ్ కిడ్నీ గుండెకు సంబంధించిన మందులు తక్కువ ధరకు లభించును ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్ సెక్రటరీ గుమిత వెంకట్ రెడ్డి కాకునూరి భాస్కర్ రెడ్డి షాగం రెడ్డి గోవిందరెడ్డి భోగాల మోహన్ రెడ్డి, మల్రెడ్డి నరసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం.

## సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ 12 (ప్రజాదర్బార్): సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మె రాజమౌళి అన్నారు. సోమవారం 116 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగన్వాడి మహబూబాబాద్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొని సీఐటీ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలు ప్రతి రంగంలో పనిచేస్తున్నారు. వారిని గౌరవించవలసిన అవసరం అందరిపై ఉంది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళా హక్కులను సాధించుకోవడం కోసం పెద్ద ఎత్తున మహిళా పోరాటాలు జరిగినవి అని అన్నారు. భూమి మీద పనిచేసే మహిళలు 70 శాతం ఉన్నారు. మహిళల పేరు మీద భూమి ఉన్నది 15 శాతం మాత్రమే ఉన్నదని కూలీలో పనిలో మగవానికి ఎక్కువ మహిళకు తక్కువ సమానత్వం ఎక్కడ ఉన్నదని ప్రభుత్వాలను ప్రశ్నించారు. ఇల్లు నడవాలంటే మగవాడు సంపాదిస్తాడు మహిళ ఇంటికే పరిమితం కావాలి.




ఇది సనాతన ధర్మం. శ్రమజేసేది మహిళ హక్కు కాడికి వచ్చేసరికి వెనకపడేది మహిళ ఒక విధమైన దాడి మహిళలపై జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మహిళలపై అఘాయిత్యాలు వరకట్న వేధింపులు బాల్య వివాహాలు ఉద్యోగాలలో వ్యత్యాసం చదువులలో వ్యత్యాసం మహిళా హక్కుల కోసం నిరంతరం సిఐటి యు పోరాటం చేస్తున్నదని అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా కార్యదర్శి స్నేహ బిందు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న అంగన్వాడి మహబూబాబాద్ ప్రాజెక్ట్ నాయకులు దార సుజాత, గుగులోతు సరోజ, జి సరస్వతి, బోడ వినోద, బి పద్మ, జ్యోతి, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన సహించేది లేదు

## - అందే మారుతి బాపూజీ- - ఇఫ్తార్ విందు ఫ్లెక్సీలో ఏఎంసీ చైర్మన్ ఫోటో లేకపోవడంపై ఆగ్రహం...

మెట్‌పల్లి, మార్చి 12: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగితే సహించబోమని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ హెచ్చరించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కోసం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డి ఫోటో లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ఇలాంటి లోపాలు జరగడం అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజా ప్రతినిధుల ఆదేశాల ఫలితమా అన్నది స్పష్టత ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధుల



ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా చిన్నచూపు చూస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ విషయంపై జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ప్రభుత్వ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి పత్రికా ప్రకటనను కూడా విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ ఫిషర్ మెన్ జనరల్ సెక్రెటరీ రూత్ర నారాయణ కన్నడ గంగాధర్ చిట్టాపూర్ మాజీ ఎంపీటీసీ సింగారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కేఓసీలో నాణత్య, భద్రతా ప్రమాణాలను పాటించాలి.

## కేఓసిని సందర్శించిన సింగరేణి డైరెక్టర్స్.

టేకులపల్లి, మార్చి 12( ప్రజాదర్బార్ ): కోయగూడెం ఓసీలో వనులు నాణత్యతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ముందుకు సాగాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని సింగరేణి సంస్థకు చెందిన కార్పొరేట్ ఉన్నతాధికారులు డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్‌వీ.సూర్యనారాయణ, జీఎం (సీపీపీ) ఏ.మనోహర్, జీఎం (క్వాలిటి) రవికుమార్ అన్నారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును గురువారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా కేవోసీలో వ్యూ పాయింట్ నుండి పని స్థలాలను అక్కడ జరుతున్న పనులు పరిశీలించారు. ప్రాజెక్ట్‌లో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనులను భద్రతా చర్యలు, యంత్రాల పనితీరు అంశాలను అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచే జీ 19 బొగ్గు ఉత్పత్తి అయ్యేలాగా చూడాలని, ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలని అన్నారు. బొగ్గు రవాణకు ఎటుంటి అటంకలు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఏరియా జీఎం వి.కృష్ణయ్య, కేవోసీ పీ ఓ గోవిందరావు, కేఓసీ మేనేజర్ శ్రీనివాసరావు, క్వాలిటీ మేనేజర్ రాందాస్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి పాల్గొన్నారు.



# వి బి జి రాంజీ బిల్లు రద్దు చేయాలి

వేములపల్లి మార్చి 12 (ప్రజాదర్బార్):- ఉపాధి కూలీల శ్రమను దోపిడీ చేస్తున్న వి బి జి రాంజీ బిల్లు రద్దు చేసి గతంలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ వనులను పరిశీలించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ. చేసిన పనులకు వారం వారం వేతనాలు చెల్లించాలని చట్టంలో ఉన్నగత నాలుగు వారాలుగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు అందలేదని వెంటనే ఇవ్వాలని, పని ప్రదేశాలలో భూమి గట్టిగా ఉండటం వల్ల కూలి గిట్టుబాటు కావట్లేదు తెలిపారు.ఉపాధి కార్మికుల పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని అలాగే చట్టం లేకుండా చేసే దురుద్దేశాన్ని తిప్పి కొట్టాలని కూలీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జాతీయ ఉపాధి హామీ చట్టంలో కార్మికుల సంక్షేమం కోసం ఉన్నటువంటి సౌకర్యాలను ఈ వీబీజీ రాం జి చట్టంలో పూర్తిగా తొలగించి కార్మికులకు నష్టం చేస్తుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిదలు కేటాయించింది కొత్తగా బిజెపి చేసిన చట్టంలో 90% నిధులు నుండి 60% కుదించింది .మిగతా 40% నిధులు ఆయా రాష్ట్రాలు భరించాలని చెప్పి ఉపాధి కల్పించే బాధ్యతనుండి క్రమంగా బీజేపీ ప్రభుత్వం తప్పుకుంటుంది అన్నారు. పది సంవత్సరాలుగా ఉపాది కూలీలకు బడ్జెట్లో కోతలు విధించుకుంటూ వస్తుంది. లక్షల కోట్ల రూపాయలు దేశంలోని బడా కార్పొరేట్ సంస్థలకి రాయితి ఇస్తు పదేమి చట్టానికి కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం అన్యాయమని అన్నారు. సంవత్సరానికి 125 రోజులు పని కల్పిస్తున్నామని ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. 95 వేల కోట్లతో 42 కోట్ల మంది ఉపాధి కార్మికులకు ప్రభుత్వం ఏ విధంగా 125 రోజులు పని కనిపిస్తుందని ప్రశ్నించారు? 125 రోజులు పనికి కల్పించాలంటే 3,50, లక్షల కోట్ల రూపాయల నిధులు అవసరం ఉంటుందని కానీ కేంద్ర ప్రభుత్వం 95 వేల కోట్లు మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించిందని తెలియజేశారు. గతంలో సంవత్సరంలో ఎప్పుడైనా వంద రోజులు పని చేసుకునే అవకాశం కూలీలకు ఉండేది. ఈసారి అధికారికంగానే 60 రోజులపాటు ఉపాధిహామీ పనులు బంద్ చేయాలని చట్టంలో పేర్కొంది. గతంలో లో కార్మికుల సంక్షేమం కోసం పని ప్రదేశాలలో నీడకోసం టెంటు, త్రాగునీరు, మెడికల్ కిట్లు, మూడు కిలోమీటర్ల పై దూరంలో పనులు చేస్తే ట్రాన్స్పోర్ట్ చార్జీలు, పనిముట్లు తదితర సౌకర్యాలు ఉండేవి, ఈ కొత్త చట్టంలో ఈ సౌకర్యాలని తొలగించిందని తెలిపారు .రాంజీ చట్టాన్ని రద్దు చేసే వరకు కార్మికులంతా కలిసి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లా అధికార యంత్రం వెంటనే పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సుకన్య శెట్టిపాలెం గ్రామ అధ్యక్షురాలు బంటు లావణ్య కార్యదర్శి నక్క భవాని ఉపాధ్యక్షులు బంటు నీలమ్మ సహాయ కార్యదర్శి నక్క సైదమ్మ సంఘ నాయకులు బంధారి లింగమ్మ .వీరమ్మ ఆమ్రాణి మంగమ్మ ఆంధారి సైదమ్మ బంటు నాగమణి నక్క వీరమ్మ తదితగులు పాల్గొన్నారు.

## జా పాలన ప్రగతి పాలన పై ఉన్నతాధికారుల

# బాధ్యతారాహిత్యం- నత్తనడకన పనులు

### పరిసరాల పరిశుభ్రత బాగుంటేనే ప్రభుత్వం అనుకున్న ప్రగతి సాధించవచ్చు-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ మార్చ్ 13: ప్రజాదర్బార్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మార్చి 6 నుండి జూన్ 12 వ తేదీ వరకు చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో విజయవంతం చేయడం కొరకు జిల్లా కలెక్టర్ ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నప్పటికీ ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాని కి చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. కేవలం కలెక్టర్ మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ప్రభుత్వం నుండి కావలసిన వసతులు సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నప్పటికీ ఆయా శాఖలో ఉన్నతాధికారులు మాత్రం కిందిస్థాయి సిబ్బందికి కార్యక్రమ పనులు అప్పజెప్పి చేతులు దులుపుకోవడం విచారకరమన్నారు. అన్ని శాఖల ముఖ్య అధికారులు కలసికట్టుగా పనిచేస్తేనే జిల్లా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో జిల్లాలో ఉన్న గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలలోకి చిరకపోవడం ఉన్నతాధికారుల బాధ్యతారహితమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ ఉన్నప్పటికీ ఆయా శాఖలలో ఉన్న ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల కిందిస్థాయి సిబ్బంది సేవలు గుర్తించకపోవడం విచారకరమన్నారు. ప్రజా పాలన ప్రగతి పాలన అంటే సమాజ అభివృద్ధి అని మరీ ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఇందులో పరిసరాల పరిశుభ్రత ఎక్కడ కూడా కనిపించడం లేదన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రగతి సాధించినట్లని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ దిశగా సానిటేషన్ అధికారులు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా జరగడంలేదని ఎమ్మెల్యే దిగబట్టారు. నిజామాబాద్ నగర శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్‌లో నిర్వహించిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సులో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పలు



అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోవచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా జరగాలని, నగర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ , నగర మేయర్ ఉమా రాణి , డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో 10వ తరగతి పరీక్ష సెంటర్ల దగ్గర పకడ్బందీ చర్యలు.

### - తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్-పదవ తరగతి పరీక్ష సెంటర్లకు 144 సెక్షన్ నోటీసులు అందజేత.

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) మార్చి 12 (ప్రజాదర్బార్): తొర్రూరు పట్టణ కేంద్రంతోపాటు మండల లోని 10వ తరగతి పరీక్షల సెంటర్ల దగ్గర పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందని పరీక్షలను నిర్వహించే సెంటర్ల పరిధిలో 144 సెక్షన్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని సెంటర్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆ గ్రామాల లోని ప్రజలు సెంటర్ల చుట్టుపక్కల వారు ప్రతి ఒక్కరూ ఈ పరీక్షల నిర్వహణకు సహకరించాలని తొర్రూరు తాసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని పదవ తరగతి పరీక్ష సెంటర్ల నిర్వాహకులకు



నిబంధనలు పాటించాలని నిబంధనల పత్రాలను తాసిల్దార్ కార్యాలయ నబర్దినేట్ దుగుంట్ల శ్రీనివాసరావు తో పంపించి అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించే సెంటర్ల నిర్వాహకులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

## చిల్లంచర్ల వరలక్ష్మి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మునగాల, మార్చి 12(ప్రజాదర్బార్)స్వాతంత్ర సమరయోధుడు చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాయి గాయత్రి విద్యాలయ నందు పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి కుమారులు కందిబండ సత్యనారాయణ, చిల్లంచర్ల గిరిధర్ మాట్లాడుతూ, ఇటీవల ఆరోగ్యంతో మరణించిన మా అమ్మగారి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు నేడు దుస్తులు పంపిణీ చేశామని ఇంకా భవిష్యత్తులో కూడా మండలంలోని పేద ప్రజలకు విద్యార్థులకు పలుసేవ కార్యక్రమాలు నిర్వహించనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల వరలక్ష్మి కుటుంబ సభ్యులు పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య, అంకమ్మ తల్లి పదహారు రోజుల పండగ

చింతలపాలెం ప్రజాదర్బార్ సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో గత నెల ఏప్రిల్ 25వ తారీకు నాడు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య, అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట గ్రామ ప్రజలందరూ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతిష్టానంతరం సాంప్రదాయ పద్ధతిగా గురువారం రోజున 16 రోజుల పండగను మహిళలు బోనాలకు వేప మండలు, మామిడి ఆకులతో అలంకరించుకొని అమ్మవారికి నైవేద్యాలు వండుకుని బోనాలను తలపై ఎత్తుకొని డప్పు,మేలాల , డీజే పాటలతో మహిళలు నృత్యాలు చేస్తూ గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం 16 రోజులు గ్రామంలో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఎలాంటి మాంసం తినకుండా సాంప్రదాయ నియమాలు పాటించి 16 రోజుల తర్వాత అమ్మవారికి నైవేద్యం సమర్పించిన తర్వాత మాంసం ముట్టవచ్చని పండగ యొక్క ఆచారం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## ప్రశాంతమైన వాతావరణంలో

# పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలి

### -- మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాసరెడ్డి.



కొండపాక (ప్రజాదర్బార్) మార్చి 12 సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్లను, పెన్నులను కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే మన పాఠశాలను మొదటి స్థానంలో నిలబెట్టాలని కోరారు.విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించి, ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గౌతమి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన చైర్మన్ శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరిగిన ఎండ తీవ్రత..!16 నుండి ఒంటిపూట బడులు..!!



హుస్నాబాద్ మార్చి 12 ప్రజా దర్బార్ రాష్ట్రంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు ఈ అన్ని ప్రభుత్వ ప్రవేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటె పూట బడులు నిర్వహించనున్నట్లు తెలిపారు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ప్రతి స్కూలు నడపలనట్లు వెల్లడించారు ఈ టైమింగ్స్ విధానాన్ని అన్ని పాఠశాలలను పాటించాలని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొందని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు కచ్చితంగా ఒంటి పూట పని చేయవలసి ఉంటుందని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.నిబంధనలు ఉల్లంఘిస్తే పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాలతో పాటు ప్రభుత్వం తులం బంగారం ఇవ్వాలి:ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, మార్చి 12 (ప్రజాదర్బార్) : పేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం అల్వాల్ మండల కార్యాలయం వద్ద తహసిల్దార్ రాములు, మాజీ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి 23 మంది లబ్ధిదారులకు షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాల కింద తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. తులం బంగారం అందిస్తే పేద కుటుంబాలకు మరింత లాభం చేకూరుతుందని, ప్రభుత్వం వెంటనే ఆ హామీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డిప్యూటీ తాసిల్దార్ పృథ్వీ, రెవెన్యూ సిబ్బంది, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, డిల్లి పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకన్న, చిన్న యాదవ్, శ్రీధర్ గౌడ్, సంపత్ యాదవ్, శరణగిరి, భాస్కర్ రెడ్డి, అరవింద్, అరుణ్, పవన్, రేవంత్ రెడ్డి, శ్యామ్, మహేష్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 17న తై బజార్ బహిరంగ వేలం

మునుగోడు మార్చి 12 (ప్రజా దర్బార్ ) నల్గొండ జిల్లా మునుగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు తైబజార్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మునుగోడు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఈనెల 16వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ కార్యాలయం మునుగోడు పేరుతో పశువుల సంతకు 80,000 వేల రూపాయలు, కూరగాయల సంతకు 40,000 డీడీ తీసి పంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. 2026బి27 సంవత్సరానికి సంబంధించిన తైబజార్ చార్జీల వసూలు హక్కులను 01-04-2026 నుండి 31 - 3 - 2027 వరకు వేలం ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.



# కొత్త రేషన్ దుకాణాల డీలర్ల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

## -ఆర్డీవో ఆర్ వేణు మాధవరావు

సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: కొత్త రేషన్ దుకాణాల డీలర్ల కోసం అర్హులైన స్థానికులు దరఖాస్తు చేసుకోవాలి అని ఆర్డీవో ఆర్ వేణు మాధవరావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట లోని 9 మండలాల్లో ఆత్మకూర్ ఎస్ మండలంలో(2) గట్టికల్లు, శెట్టిగూడెం గ్రామం, చివ్వేంల మండలంలో(2) చందుపట్ల గ్రామం, వాల్యా తండా, జాజిరెడ్డిగూడెం మండలంలో(1) కొమ్మాల గ్రామం, మోతే మండలంలో(2) నరసింహపురం తుమ్మ గూడెం గ్రామం, నాగారం మండలంలో(1) వర్ధమానుకోట గ్రామం, నూతనకల్ మండలంలో(1) ఎడవెల్లి గ్రామం, సూర్యాపేట మండలంలో (3)ఇమ్మంపేట గ్రామం, సూర్యాపేట పట్టణం, తాళ్లకాంపాడు గ్రామం, తిరుమలగిరి మండలంలో (2) మాలిపురం, తిరుమలగిరి గ్రామం, తుంగతుర్తి మండలం లో(1) రావులపల్లి గ్రామాలలో డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.ఖాళీగా ఉన్న 15 కొత్త రేషన్ దుకాణాలకు రేషన్ డీలర్లు ఈనెల16 నుండి ఏప్రిల్ 14 వరకు పదవ తరగతి పాస్ అయి, తమకుల ధ్రువీకరణ సర్టిఫికెట్, 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు లోపు ఉన్న వాళ్లందరూ అప్లై చేసుకోవాలని తెలిపారు.



# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు ప్యాడ్స్ వితరణ

కల్లూరు మండలంలో గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద్, డాక్టర్ దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఆశా స్వచ్ఛంద సంస్థచే కల్లూరు ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో, బాలిక ఉన్నత పాఠశాల , రెసిడెన్షియల్ గర్ల్స్ ,పాఠశాల లో 10 వ తరగతి వారికీ సుమారు 150 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను అందించడం జరిగింది, ఈ కార్యక్రమం కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ కల్లూరు పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు అందరూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదే సందర్భంగా కాటేపల్లి కిరణ్ తాను చదువుకున్న స్కూల్లో 10/10 వచ్చిన వారికి ప్రథమ బహుమతిగా 5000 ద్వితీయ బహుమతి 3000, తృతీయ బహుమతిగా



2000 రూపాయలు అందజేస్తానని ప్రకటించి ఉన్నారు అలా విద్యను అభివృద్ధి చేసే క్రమంలో తాను విద్యను అభ్యసించిన స్కూలుకు ఏదో విధంగా ఇలా చేయూతనివ్వా లని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య శివకుమార్ నాయక్ , ఉబ్బన ప్రభాకర్ రావు , దామల రాజు , తోట జనార్ధన్ , దామల సురేష్ , నోటి కృష్ణారెడ్డి , కాటేపల్లి కిరణ్ కుమార్, పొన్నూరు వెంకటేశ్వరరావు ,షేక్ అఫ్రోజ్ ,సెక్రటరీ,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యేకు వినతిపత్రం



అల్వాల్, మార్చి 12: అల్వాల్ రాజు రహదారి రోడ్డు విస్తరణను 150 ఫీట్లు తగ్గించాలని బాధ్యత జేఏసీ ఇంచార్జి డా. సుధాకర్ పాలకుర్తి కోరారు గురువారం అల్వాల్ సర్కిల్ శుభశ్రీ గార్డెన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోడ్డు విస్తరణను 150 ఫీట్లకు తగ్గించాలని, నష్టపరిహారాన్ని మూడు రెట్లు పెంచాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతిపత్రాలు అందజేశారు. అల్వాల్ రైతు బజార్ దుకాణదారులు, రోడ్డుకు ఇరువైపులా వ్యాపారస్తులు, జివి రెడ్డి కాలనీ వయోవృద్ధులు హాజరై తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, జేఏసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 12. జయశంకర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ శీలం. శ్రీనివాసరావు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను



వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ శ్రీనివాసరావు ను, ఫోటోగ్రాఫర్ రంజిత్ ను, సిబ్బంది పి శ్రీనివాస్ ను,ప్రవీణ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులు,దాడి కేసులో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష

జగిత్యాల ప్రతినిధి మార్చి 12 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన రోజాకు అదే గ్రామానికి చెందిన గంగాధర్‌తో 2001 సంవత్సరంలో వివాహం జరిగింది. వివాహానంతరం గంగాధర్ మద్యం కి బానిసై, రోజాను తరచూ వేధిస్తూ కొట్టడం, తిట్టడం ప్రారంభించాడు. అదనంగా కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేస్తూ ఆమెను వేధించేవాడు.ఈ వేధింపులను తట్టుకోలేక రోజా తన ఇద్దరు పిల్లలను తీసుకుని రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో తన అమ్మమ్మ వద్ద నివసిస్తూ బీడీలు తయారు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేది.ఈ క్రమంలో 20-11-2013 తేదీన రోజా తన ఇంటి వద్ద ఉండడం గమనించిన గంగాధర్ అక్కడికి వెళ్లి ఆమెపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటనను అడ్డుకునేందుకు వచ్చిన రోజా అక్క అమ్మమ్మను కూడా బెదిరించాడు ఇట్టి వరకట్న వేధింపుల పట్ల తన భర్తతో తనకు ప్రాణ హాని ఉందని బాధితురాలి ఫిర్యాదు మేరకు రాయికల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితుడు గంగాధర్ (35)ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం కేసును విచారించిన జగిత్యాల అదనపు జూనియర్ సివిల్ జడ్జి డ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి శ్రీనిజ కోహిర్కర్ సాక్ష్యాలను పరిశీలించి నిందితుడిపై ఆరోపణలు రుజువు కావడంతో అతనికి 6 నెలల శిక్ష విధిస్తూ గురువారం రోజున తీర్పు వెలువరించారు.

# వంట గ్యాస్ కొరత లేకుండా చూడాలి..! గ్యాస్ ఏజెన్సీ ముందు బిఆర్ఎస్ నాయకుల నిరసన

హుస్నాబాద్ మార్చి 12 ప్రజాదర్బార్ హుస్నాబాద్ పట్టణం లో గ్యాస్ కొరత లేకుండా చూడాలని కోరుతూ గ్యాస్ ఏజెన్సీ ముందు టిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలెని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వంట గ్యాస్ కొరత తో ఇబ్బందులు లేకుండా చూడాలనివంట గ్యాస్ ను బ్లాక్ చేసి ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇతర దేశాల యుద్ధం తో వంటగ్యాస్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బి ఆర్ యస్ పార్టీ కోరుతుందని వంట గ్యాస్ ను ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకుందాం అని అనుకుంటే సర్వర్ బిజీ తో గంటల గడిచిన బుకింగ్ కావడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని కేంద్ర ప్రభుత్వం ఎలాంటి గ్యాస్ కొరత లేదని ప్రకటనలు చేస్తుంది కానీ పట్టణాల్లో ఆన్ లైన్ లో గ్యాస్ బుకింగ్ కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు గ్యాస్ సరి సమయం లో గ్యాస్ దొరకడంపోవడంతో దీనిని ఆసరాగా తీసు కొని దలారీలు గ్యాస్ బ్లాక్ చేసి ఎక్కువ ధరలకు అమ్ముతే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



## శంకర్ పల్లి ర్కెట్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



చేవెళ్ల, మార్చి 12(ప్రజాదర్బార్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా బల్క్ వేస్ట్ జనరేటర్లు అయిన హోటళ్లు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులకు తమ వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను అక్కడికక్కడే ఆన్‌సైట్ కంపోస్టింగ్ విధానంలో నిర్వహించాలని అధికారులు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పురపాలక సంఘం కమిషనర్ తెలిపారు.

## పొన్కల్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ ఈఓ నియామకం చేయాలి -- ముడుగు ప్రవీణ్

జన్నారం, మార్చి 12 (ప్రజాదర్బార్)జన్నారం మండలంలోని పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీలో రెగ్యులర్ ఈఓ (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) ను వెంటనే నియమించాలని 11వ వార్డ్ సభ్యుడు ముడుగు ప్రవీణ్ జిల్లా అధికారులను కోరారు.్త నాలుగు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో ఇంచార్జ్ ఈఓ ద్వారా మాత్రమే పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. రెగ్యులర్ ఈఓ లేకపోవడం వల్ల పంచాయతీ పరిపాలనలో కొంతమేర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. అనుభవం ఉన్న రెగ్యులర్ ఈఓను నియమిస్తే గ్రామపంచాయతీ అభివృద్ధి మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 10 వేల మంది ప్రజలు నివసిస్తున్నారని, వారి అవసరాలు మరియు సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని రెగ్యులర్ ఈఓ నియామకం అత్యవసరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా అధికారులు వెంటనే స్పందించి రెగ్యులర్ ఈఓను నియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



### ప్రజా పాలన - ప్రగతి కార్యక్రమంలో మేము సైతం అంటున్న పోలీసులు

## డ్రగ్స్ పై అశ్వారావుపేట పోలీసులు అవగాహన ర్యాలీ




అశ్వారావుపేట, మార్చి 12 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బుచ్చయ్య మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ వినియోగం పెరగడం ఆందోళనకరమన్నారు. ఒకసారి డ్రగ్స్ అలవాటు పడితే బయటపడటం చాలా కష్టమని, అది వ్యక్తి ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం పై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ యయాతి రాజ్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామాలకు కూడా వ్యాపిస్తున్నదని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టి చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమం అనంతరం అధికారులు, విద్యార్థులు కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో ర్యాలీ సాగింది. అనంతరం పోలీస్ స్టేషన్ కూడలి వద్ద విద్యార్థులు, అధికారులు కలిసి మానవహారం ఏర్పాటు చేసి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా మండలం లోని ఊట్లపల్లి, వినాయకపురం, ఆసుపాక గ్రామాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బుచ్చయ్య, తాసిల్దార్ రామకృష్ణ, ఎస్ఐ యయాతి రాజ్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వద్దు.. భవిష్యత్తు ముద్దు- రామవరంలో 'ఈగల్' గర్జన!




భద్రాద్రి కొత్తగూడెం మార్చి 12/ ప్రజా దర్బార్:యువతను పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టడమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్, రామవరంలో 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' వేదికగా చైతన్య జ్వాల రగిలింది. రామవరం టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'యాంటీ డ్రగ్ డ్రైవ్' అవగాహన సదస్సు యువతలో కొత్త ఉత్తేజాన్ని నింపింది. డప్పు చప్పుళ్లు, నినాదాలతో రామవరం పురవీధులు మత్తుకు వ్యతిరేక రణక్షేత్రంగా మారాయి. ఈ కార్యక్రమం ప్రారంభంలో రామవరం సెంటర్‌లో విద్యార్థులు, యువత భారీ మానవహారంగా ఏర్పడి, డ్రగ్స్ లేని సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అక్కడి నుండి గణేష్ చమన్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీజే పాటలు, స్థానిక కళాకారుల డప్పు వాయిద్యాల హోరు మధ్య "డ్రగ్స్ వద్దు – దేశం ముద్దు" అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా రామవరం టూ టౌన్ సీఐ డీ. ప్రతాప్ మాట్లాడుతూ, యువత క్షణికానందం కోసం మత్తుకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును బూడిద చేసుకోవద్దని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల నిర్మూలన కేవలం పోలీసుల పని మాత్రమే కాదని, ఇది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ, వారు ఎవరితో స్నేహం చేస్తున్నారో నిరంతరం పర్యవేక్షించాలని తల్లిదండ్రులకు సూచించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఈగల్ టీమ్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపుతోందని తెలిపారు. ?"డ్రగ్స్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు అత్యాధునిక సాంకేతికతతో ఈగల్ ఫోర్స్ పనిచేస్తోంది. గంజాయి విక్రయించినా, వినియోగించినా కఠిన చట్టాల నుండి ఎవరూ తప్పించుకోలేరు," అని ఆయన హెచ్చరించారుఅదేవిధంగా, పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులు క్లిక్ చేయవద్దని, ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కిషోర్, మనీషా, ఇతర పోలీస్ సిబ్బందితో పాటు పాలిటెక్నిక్ మరియు హైస్కూల్ విద్యార్థులు, సర్పంచులు ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామవరం ప్రాంతాన్ని 'డ్రగ్ ఫ్రీ జోన్' గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



# టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, స్టేషనరీ పంపిణీ



మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 12:- దంతాలపల్లి మండలం లోని దాట్ల ఉన్నత పాఠశాలలో టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సుమారు 6000 విలువగల పరీక్షల సామాగ్రి, స్టేషనరీ వస్తువులు దాట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొమ్మవరపు కృష్ణయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో పరీక్ష సామాగ్రి, స్టేషనరీ వస్తువులు అందించడం అభినందనీయమని, చిన్నారులు విద్యలో రాణించి, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. పదో తరగతి పరీక్షల కి సంబంధించి విద్యార్థులు ఎలా ప్రిపేర్ కావాలో, పరీక్షలు ఎలా రాయాలో విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. టీచర్స్ క్లబ్ బాధ్యులు చింతల సురేష్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన సామాగ్రిని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామయ్య మాట్లాడుతూ మా పాఠశాలకు పరీక్ష సామాగ్రి అందించడం అభినందనీయమని పదో ఉత్తమ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు విజయ్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్, కొంపెల్లి రామయ్య, సాయి, రోషిని, యాకస్వామి , రిషిత విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతాంగ ధర్నాకు తరలి రావాలి



మునుగోడు మార్చి 12 (ప్రజా దర్బార్) ఉదయ సముద్రం కాలువలను పూర్తి చేసి చెరువులు నింపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న మునుగోడు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న రైతాంగ ధర్నాకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని నల్లగొండ జిల్లా మునుగోడు మండలం గుండ్లోరి గూడెం గ్రామ సర్పంచ్ జంగిలి సునీత సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతాంగ ధర్నాకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుండ్లోరి గూడెం గ్రామంలో రైతులతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఉదయ సముద్రం కాలువలను పూర్తి చేసి చెరువులను నింపితే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈనెల 16న తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించడం రైతాంగ ధర్నాను విజయవంతం చేయడానికి రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

## సీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మార్చి 12, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని(సిహెచ్సీ) తహశీల్దార్ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం రక్త పరీక్షల కేంద్రానికి వెళ్లి రికార్డులు పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవల గురించి సూపర్డేంట్ డాక్టర్ ఎం. ముక్కెంటేశ్వరావు ను అడిగి తెలుసుకొన్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.డాక్టర్ అమరేందర్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కృష్ణసాగర్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించి,విద్యా ర్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణ సాగర్ ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు, రెవెన్యూ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తుల కల సాకారం దిశగా అడుగు - సాయిప్రియ నగర్ ఆలయానికి తుంగతుర్తి రవి విరాళం




మేడిపల్లి,మార్చి11(ప్రజా దర్బార్) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలోని సాయిప్రియ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ స్వామి దేవాలయ నిర్మాణ పనులకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి విరాళం అందజేశారు.గురువారం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను కలిసి దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.1లక్షా నూట పదహారు రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ దైవ చింతన సమాజంలో శాంతి ఐకమత్యాలను పెంపొందిస్తుందని అన్నారు.సాయి ప్రియ నగర్ ప్రాంత భక్తుల చిరకాల వాంఛ అయిన ఈ దేవాలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ఆర్.వి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.తమ పిలుపు మేరకు స్పందించి ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు దేవస్థాన కమిటీ సభ్యులు తుంగతుర్తి రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మద్దూరు ఇఫ్తార్ విందు లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్



మద్దూర్: మున్సిపాలిటీ మార్చి 12 ( ప్రజా దర్బార్) (మద్దూర్): మున్సిపాలిటీ లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తో కలిసి గురువారం స్థానిక అల్ జుబేది, జామియా మసీదులో, ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు, ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు, ఇఫ్తార్ విందులో ఖజూరు అరటి, దానిమ్మ, సపోటా, కర్బూజ్, కలిగిరి, తిన్నారు, కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్ కౌన్సిలర్ లో మున్నంపల్లి నరసింహ, కల్లపు దినేష్, ఎండి మౌలానా, సంగీత శివకుమార్, జాజరవపల్లి గోపాల్, నాయకులు, బసిరెడ్డి, బొట్టు గోపాల్, బాలచంద్ర గౌడ్, ఎండి హబీబ్, సయ్యద్ షఫిర్ అహ్మద్, రేణివట్ల, నజీముద్దీన్, అబ్దుల్ రహీం, ఎండి అహ్మద్, రేణివట్ల, ఎండి ఇబ్రహీం, ఖాజీపూర్, ఎండి సద్దాం, ఎండి ఇక్బాల్, ఎండి జైనోద్దీన్, తదితరులు పాల్గొన్నారు,

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సర్పంచులు కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్ లకు శిక్షణ

## - అనంత మారుతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా





(ప్రజాదర్బార్/ మహబూబునగర్) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సర్పంచులు కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్ లకు అనంత మారుతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఒకరోజు శిక్షణ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ జానకి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ , మార్కెట్ కమిటీ చైర్మన్ వెక్కిరి అనిత మధుసూదన్ రెడ్డి, మేయర్ జి మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్ బి హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంఎస్ ఎరువుల గోదామును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

## - జిల్లా కేంద్రంలోని డిసిఎంఎస్ ఎరువుల గోదాం ఆకస్మిక తనిఖీ



(ప్రజాదర్బార్/ మహబూబునగర్) జిల్లా కలెక్టర్ కుశు భూ గుప్తా గురువారం జిల్లా కేంద్రంలోని డిసిఎంఎస్ ఎరువుల గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల గోదాం లో స్టాక్ ఈ పాస్ యంత్రం లో ఎరువుల విక్రయం వివరాలను పరిశీలించారు. యూరియా కు యాప్ లో బుక్ చేసుకున్న రైతులకు ఈ పాస్ ద్వారానే విక్రయించాలని సూచించారు. ఈపాస్ లో విక్రయాలకు, స్టాక్ నిల్వలకు ఎటువంటి తేడాలు ఉండకూడదని సూచించారు. 7652 బస్తాల యూరియా బుకింగ్ సిద్ధంగా ఉందని, యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు.

అనంతరం స్వప్న గ్యాస్ ఏజెన్సీ ని కలెక్టర్ తనిఖీ చేశారు. గ్యాస్ బుకింగ్, డెలివరీ గురించి తెలుసుకున్నారు. గృహ వినియోగదారులకు సక్రమంగా డెలివరీ చేయాలని వాణిజ్య అవసరాలకు డైవర్ట్ చేయవద్దని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా పవన సరఫరాల అధికారి జి శ్రీనివాసులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్ బి హరిప్రియ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి డీలర్లకు సూచనలు చేశారు. గృహ వినియోగదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.



# భద్రాద్రి రామయ్య కళ్యాణానికి చేనేత పట్టు వస్త్రాల తయారీని ప్రారంభించిన ఈవో కే దామోదర్ రావు



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 12 ప్రజా దర్బార్ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 27న శ్రీరామన వమిని పురస్కరించుకొని మిథిలా స్టేడియం లోని శిల్పకళా శోభితమైన కళ్యాణ మండ పంలో నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణానికి పోచంపల్లి చేనేత పట్టువ స్త్రాల తయారీకి గురువారం శ్రీకారం చుట్టారు. సికింద్రాబాద్ కు చెందిన చేనేత కళాకారులు గత కొన్నేళ్లుగా రామయ్య కళ్యాణానికి చేనేత పట్టువస్త్రాలను తయారుచేసి ఇస్తున్నారు ఈ క్రమంలో ఈసారి సైతం పట్టువస్త్రాలను శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ స్వాములకు ఆంజనేయ స్వామికి అందజేసేందుకు పట్టువస్త్రాల తయారీ పనులను చేపట్టగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో కే దామోదర్ రావు లంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# పూల్ నాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్..!

హుస్నాబాద్, మార్చి 12 ప్రజాదర్బార్ హుస్నాబాద్ మండలం వంగరామయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల పూల్ నాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తీసుకొచ్చి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ప్రదర్శించారు. మనిషికి ఆరోగ్యకరమైన వంటకాలు మరియు పోషక విలువలు ఎక్కువగా ఉండే వంటకాలు వాటిపై అవగాహన అనే అంశాల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా విద్యార్థులలో చైతన్యం తో పాటు నేర్చుకోవాలని తపన తెలుసుకోవాలని ఆలోచన ప్రతి విద్యార్థికి కలుగుతుందని ఉపాధ్యాయులు అన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకారం అందించాలి

## సర్పంచులు కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు మేయర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్‌కుష్బూ గుప్తా






(ప్రజాదర్బార్/ మహబూబునగర్) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అనంత మారుతి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఎంపీటీసీలు సర్పంచులు మున్సిపల్ కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్ లకు ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ ప్రసంగించారు. కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ,జిల్లా ఎస్పీ డి జానకి, రాష్ట్ర మైనారిటీ ఫైనల్స్ కమిషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బేక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మేయర్ జీ మమత డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్బి హరిప్రియ, పురపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ మమత , గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. గురువారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అనంత మారుతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సర్పంచులు కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు మేయర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు 10 అంశాలతో షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగస్వాములై సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు. గ్రామాలు వార్డులు కార్పోరేషన్ డివిజన్లో అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం లో భాగంగా ఆర్టిసి బస్సులలో మహిళల ఉచిత ప్రయాణం, ఎల్పిజి గ్యాస్ సిలిండర్ కు 500 రూపాయల సబ్సిడీ, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇల్లు ,మహిళా శక్తి ద్వారా మహిళల సాధికారతకు వివిధ కార్యక్రమాలు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలకు పెంచి వైద్య చికిత్స తదితర కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామస్థాయిలో అభివృద్ధి అలాగే సంక్షేమ కార్యక్రమాలను సమర్ధంగా అమలు చేయడానికి మంచి అవకాశం లభించిందన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను రూపొందించిందని అన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా పట్టణాలు ,గ్రామాలలో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ గా 5 దశల్లో 10 ప్రాధాన్యత అంశాలతో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు 99 రోజులు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 2 గ్రామసభలు గ్రామస్థాయి కార్యక్రమాలు, ఏప్రిల్ 16 మండల మున్సిపల్ స్థాయి కార్యక్రమాలు, మే రెండు నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు, మే 22 జిల్లా స్థాయి కార్యక్రమాలు, జూన్ రెండు రాష్ట్రహావిర్భావ ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు అధికారులు అందరం అంకితభావంతో పనిచేసి విజయవంతం చేద్దామని అన్నారు. చతుర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేద్దామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యం పైల్ల క్రియరెన్స్ ఆరోగ్యం" అరైవ్ అండ్ అలైవ్"( రోడ్డు భద్రత) సంక్షేమం పిల్లల రక్షణ డ్రగ్స్ నిర్మూలన రైతు సంక్షేమం అండ్ వ్యవసాయం విద్యా, యువత అలాగే క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ రక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నిర్వహించిన శిక్షణ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కూడా నూత నంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులకు ఒక శిక్షణ వంటిదని ఈ కార్యక్రమంలో ప్రణాళిక ప్రకారం నిర్వహించిన కార్యక్రమాలు వచ్చే ఐదేళ్ల కూడా తమ పదవీకాలంలో కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చని అన్నారు కార్యక్రమంలో సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి అవకాశం కలుగుతుందని అన్నారు పోలీసు శాఖ ద్వారా నోటు డ్రగ్స్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. బడి పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించాలని ఎక్కడైనా విద్యార్థులు డ్రగ్స్ వినియోగించిన సరఫరా జరిగిన పోలీసులకు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒవేదుల కొత్వాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అనేక సంక్షేమ అలాగే అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ ఒకరోజు శిక్షణ ముఖ్య ఉద్దేశం ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)" ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాలలోని ప్రజలకు చేరవేయడమే లక్ష్యమని ఆయన అన్నారు. ఈ శిక్షణ ద్వారా సర్పంచులు, కౌన్సిలర్లు కార్పొరేటర్లు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సరైన దిశ నిర్దేశం పొందుతారని ఆయన పేర్కొన్నారు. మహబూబ్నగర్ నగర పాలక సంస్థ మేయర్ జి మమత మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు తమ పాలన సామర్థ్యాన్ని నిరూపించుకునే గొప్ప అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లి వాటిని గ్రామీణ స్థాయిలో ప్రజలకు సమర్థవంతంగా అమలు చేయుటకు పాటుపడాలని తెలిపారు. అలాగే సమస్యలు అలాగే ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందని మేయర్ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్పర్సన్ బెక్కిరి అనిత, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మల్లు నరసింహ రెడ్డి తమ విలువైన సలహాలను, సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు రిసోర్స్ పర్సన్లు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల మీద శిక్షణలో హాజరైన ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు ఆదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ రెవెన్యూ అదనపు కలెక్టర్ జే జే ఎల్ బి హరిప్రియ, ఆర్డీవో నవీన్ ,ఇన్చార్జి డిపిఓ జెడ్పి సీఈవో వెంకటరెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత కమలపురం సర్పంచ్ కి నివాళులర్పించిన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

కారేపల్లి, ప్రజాదర్బార్ మార్చ్ 12 సింగరేణి మండలం లోని పాతకమలపురం గ్రామానికి చెందిన సర్పంచ్ తేజవత్ బాబురావు బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం వారి స్వగృహం పాత కమలాపురం కు వెళ్లి సర్పంచ్ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ధరవత్ పాండ్య నాయక్ ఇంట్లో స్థానిక నాయకులతో కలసి కాసేపు ముచ్చటించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట పప్పుల నిర్మల, నాయకులు చాగంటి కోటయ్య, అజ్మీర వీరన్న, జర్పుల ప్రసాద్, శంకర్, లచ్చిరాం, బాలు, భావ్సింగ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సవ్యంగా సాగిన ఏడవ రోజు "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక " కార్యక్రమాలు

## - ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ ఉపాధి హామీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ ఉపాధి శాఖ ద్వారా గురువారం ఏడవ రోజు కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో పెద్ద మొత్తంలో వ్యర్థాలను విడుదల చేసే దుకాణదారులు ,మాంసం చేపల వ్యాపారులు, ఫంక్షన్ హాల్ యజమానులు తదితరులతో సమావేశాలు నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీలలో ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో ఆస్తుల నిర్వహణకు సంబంధించిన పనులను కూడా గుర్తించి చేపట్టారు. జిల్లా స్థాయి సమగ్ర వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం 423 గ్రామ పంచాయతీలు అలాగే 16 మండలాలు ఉన్నాయి. పెద్ద మొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే దుకాణం దారులతో మొత్తం 423 గ్రామపంచాయతీలను సమావేశాలు నిర్వహించబడగా ఈ సమావేశాల్లో మొత్తం 1715 మంది పాల్గొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణలో 391 మంది సర్పంచ్ లు పాల్గొన్నారు. గ్రామపంచాయతీలు అలాగే ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో మొత్తం 578 ఆస్తి నిర్వహణ పనులు గుర్తించబడ్డాయి. అడ్డాకుల మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామపంచాయతీలలో బల్క్ వ్యర్థాల ఉత్పత్తిదారులతో సమావేశాలు నిర్వహించారు ఈ సమావేశాలలో 117 మంది పాల్గొన్నారు. బాలానగర్ మండలంలో 37 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించగా వాటిలో 184 మంది పాల్గొన్నారు. మండల స్థాయి శిక్షణలో 37 మంది సర్పంచులు పాల్గొన్నారు. ఇక్కడ 18 ఆస్తి నిర్వహణ పనులు గుర్తించబడ్డాయి. భూత్పూర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలలో 87 మంది పాల్గొన్నారు. ఓరియంటేషన్ శిక్షణలో 19 మంది సర్పంచులు పాల్గొన్నారు. చిన్నచింతకుంట మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉన్నాయి మండలంలో ఉన్న 50 ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులు పూర్తిగా శుభ్రం చేయబడ్డాయి. దేవరకద్ర మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా అన్ని గ్రామపంచాయతీలలో మొత్తం లో వ్యర్థాల ఉత్పత్తిదారులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో 74 మంది పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో 18 మంది సర్పంచులు పాల్గొన్నారు. గండీడ్ మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మండలంలో మొత్తం 56 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు ఉండగా వాటిలో 53 ట్యాంకులు శుభ్రం చేయబడ్డాయి. హన్వాడ మండలంలో పెద్ద మొత్తంలో వ్యర్థాల ఉత్పత్తిదారులతో 33 సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలలో 15 మంది పాల్గొన్నారు. ఇక్కడ 48 ఆస్తి నిర్వహణ పనులు గుర్తిం చబడ్డాయి. జడ్చర్ల మండలంలో 45 గ్రామపంచాయతీ ఉండగా అన్ని గ్రామపంచాయతీలలో సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలలో 261 మంది పాల్గొన్నారు. ఓరియంటేషన్ శిక్షణలో 39 మంది సర్పంచులు పాల్గొన్నారు. ఈ మండలంలో 80 ఆస్తి నిర్వహణ పనులు గుర్తించబడ్డాయి. కోయిలకొండ మండలంలో 44 గ్రామపంచాయతీలు ఉన్నాయి అన్ని గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించగా వాటిలో 98 మంది పాల్గొన్నారు ఈ మండలంలోని ఆచార్యపూర్ గ్రామపంచాయతీలో దుకాణదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కౌకుంట్ల మండలంలో 12 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించగా వాటిలో 62 మంది పాల్గొన్నారు. ఇక్కడ 42 ఆస్తి నిర్వహణ పనులు గుర్తించబడ్డాయి. మహబూబ్నగర్ మండలంలో 24 గ్రామపంచాయ తీలు ఉండగా అన్ని గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించబ డ్డాయి. ఈ సమావేశాలలో 66 మంది పాల్గొన్నారు .ఇక్కడ 5 ఆస్తి నిర్వహణ పనులు గుర్తిం చబడ్డాయి .ఈ మండలంలోని గాజులపేట గ్రామ పంచాయతీలో బల్కు వ్యర్థాల ఉత్పత్తిదారులతో సమావేశం నిర్వహించబడింది. మిడ్జిల్ మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలలో 54 మంది పాల్గొన్నారు . శిక్షణలో 24 మంది సర్పంచులు పాల్గొన్నారు. మహమ్మదాబాద్ మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించగా వాటిలో 82 మంది పాల్గొన్నారు. ఇక్కడ 12 ఆస్తి నిర్వహణ పనులు గుర్తించబడ్డాయి. ఈ మండలంలోని చిన్నయి పల్లి గ్రామపంచాయతీలో దుకాణదారులకు అవగా హన సమావేశం నిర్వహించబడింది. మూసాపేట్ మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి .వాటిలో ఉన్న 40 ఓహెచ్ఎస్ ఆర్ ట్యాంకులు శుభ్రం చేయబడ్డాయి. నవాబుపేట మండలంలో 42 గ్రామ పంచాయతీలు ఉండగా మండలంలోని 114 ఓహెచ్ ఆర్ ట్యాంకులు శుభ్రం చేయబడ్డాయి. రాజా పూర్ మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించగా వాటిలో 122 మంది పాల్గొన్నారు. ఇక్కడ పది ఆస్తి నిర్వహణ పనులు గుర్తించబడ్డాయి. ఈ మండలంలోని కల్లేపల్లి గ్రామపంచాయతీలో పెద్ద మొత్తంలో వ్యర్థాల ఉత్పత్తిదారులతో సమావేశం నిర్వహించబడింది.







# గాంధీభవన్ కు తరలిన మండల కాంగ్రెస్ నాయకులు



బెజ్జంకి,మార్చి 12(ప్రజా దర్బార్): మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్ గా గురువారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు వాహనాల్లో అధిక సంఖ్యలో హైదరాబాద్ లోని గాంధీభవన్ కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులికృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.